కిషన్‌రావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు

బాధిత కుటుంబానికి పరామర్శ

ముస్తాబాద్, డిసెంబర్ 9: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రాచమడుగు సంతోష్‌రావు తండ్రి కిషన్‌రావు రెండు రోజుల క్రితం మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్ రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సురేందర్‌రావు పరామర్శించారు. కిషన్‌రావు మృతికి గల కారణాలు తెలుసుకొని బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. ఇక్కడ నాయకులు సర్వర్‌పాషా, అన్వర్‌పాషా, నారాయనోజు సతీశ్ ,అల్లం లక్ష్మణ్, వేణు రావు, ఎద్దండి మహేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఆంగ్ల బోధనపై శిక్షణ తరగతులు

సంస్థ బాధ్యుడు రామేశ్వర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

తెలంగాణ చౌక్, డిసెంబర్ 9: జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ఉచితంగా ఆన్‌లైన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సంస్థ బాధ్యుడు రామేశ్వర్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గీతా నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఆంగ్ల బోధనపై ఆన్‌లైన్ శిక్షణ తరగతులపై అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ, రాష్ట్ర పరిశోధన విద్యాసంస్థ సహకారంతో విల్ టూ కెన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లిష్ సంస్థ ఆధ్వర్యంలో 40రోజుల పాటు ఉచిత ఆన్‌లైన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 21 జిల్లాలో ఈ శిక్షణ తరగతులు పూర్తయినట్లు వివరించారు. ఇక్కడ డీఎస్‌వో పాముల దేవయ్య, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు ఆహ్వానం

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 9: తంగళ్లపల్లిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ రజినీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాలలో ఇంగ్లిష్ లెక్చరర్ పోస్టుకు ఈ నెల 14న వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, సంబంధిత పీజీ సబ్జెక్టులో 55శాతం ఉత్తీర్ణతతోపాటు నెట్/సెట్/పీహెచ్‌డీ అర్హత గల మహిళా అభ్యర్థులు ఒరిజనల్ ధ్రువీకరణ పత్రాలతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు.

తంగళ్లపల్లిలో కార్తీక వనభోజనాలు

వన భోజనాల్లో పూజలు చేస్తున్న రామాలయ మిత్ర కమిటీ సభ్యులు

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 9: తంగళ్లపల్లిలోని రామాలయ మిత్ర కమిటీ ఆధ్వర్యంలో వనభోజనాలు చేశారు. స్థానిక గాయత్రీ ఆశ్రమంలో కార్తీక దామోదర కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేసి, అక్కడే వనభోజనాలు చేశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు బండి తిరుపతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, తెంబరవేణి రాము, మచ్చ ఆంజనేయులు, రాపెల్లి ఆనందం, బాదం ప్రకాశ్, రవీందర్, శ్యాం, శ్రీనివాస్, ప్రసాద్, యాదగిరి, రమేశ్, మొగులాజి, ఆంజనేయులు, రాజేశం, రవి, వెంకటేశం, నాంపల్లి, రాజు, నర్సయ్య, చంద్రమౌళి పాల్గొన్నారు.

కేసీఆర్ త్వరగా కోలుకోవాలని..

ఎల్లారెడ్డిపేట: సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ యూత్ వింగ్ నాయకులు

ఇల్లంతకుంట: రామలింగేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

సిరిసిల్ల రూరల్/ఎల్లారెడ్డిపేట/ఇల్లంతకుంట, డిసెంబర్ 9: హైదరాబాద్‌లోని యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని పార్టీ శ్రేణులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ క్రమంలో ఇల్లంతకుంట మండలం జంగంరెడ్డిపల్లిలోని శ్రీ రామలింగేశ్వర ఆలయంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, నేతలు పూజలు చేశారు. ఇక్కడ నేతలు రాజిరెడ్డి, చందన్, బాలరాజు, కేవీఎన్ రెడ్డి, పరశురాం, బాలకిషన్, మధు, రఘు, సలీం ఉన్నారు.

● తంగళ్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ శివభక్త మార్కండే య స్వామి ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూ జలు చేశారు. శస్త్ర చికిత్స విజయవంతం ముగిసిందని, సారు త్వరగా కోలుకోవాలని ఎంపీపీ పడిగెల మానస వేడుకున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు అనుకూలంగా నినదించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, ఎంపీటీసీ కోడి అంతయ్య, సీనియర్ నేత పడిగెల రాజు, పట్టణాధ్యక్షుడు బండి జగన్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, జాగృతి మండలాధ్యక్షుడు కందుకూరి రామాగౌడ్, ఆసాని

● ఆలయాల్లో బీఆర్ఎస్ నాయకుల పూజలు

శ్రీకాంత్‌రెడ్డి, నేరెళ్ల అనిల్‌గౌడ్, కడారి నవీన్‌రెడ్డి ఉన్నారు.

● ఎల్లారెడ్డిపేటలోని సాయిబాబా ఆలయంలో బీఆర్ఎస్ యూత్‌వింగ్ ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశ్, పార్టీ శ్రేణులతో కలిసి పూజలు చేశారు. అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రాన్ని నంబర్‌వన్ స్థానంలో నిలిపిన కేసీఆర్ త్వరగా కోలుకోవాలని స్వామివారిని వేడుకున్నారు. ఇక్కడ నాయకులు కొత్త అరుణ్, రేసు గణేశ్, నరేందర్, కిరణ్, రాకేశ్, చిన్ను, వినయ్, హైమద్, సిద్ధూ, తదితరులు ఉన్నారు.

కల్యాణం.. కమనీయం

● నేత్రపర్వంగా లక్ష్మీనరసింహ స్వామివారి కల్యాణోత్సవం
● స్వామివారిని దర్శించుకున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి

లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకుంటున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

గంభీరావుపేట, డిసెంబర్ 9: గజసింగవరంలో శనివారం శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి కల్యాణోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం వేదపండితులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు. నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వారికి వేద పండితులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇక్కడ సర్పంచ్ సుతారి బాలరాజు, ఉప సర్పంచ్ దేవారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

వేములవాడ, డిసెంబర్ 9: ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్, శ్రీ చైతన్య పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య సూచించారు. వేములవాడ పట్టణ సీఐ కరుణాకర్ ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని కోరుట్ల బస్టాండ్‌లో ట్రాఫిక్ నియమావళిపై శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ, వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని కోరారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడిపితే కలిగే ఇబ్బందులపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ గురించి విద్యార్థులు చేపట్టిన నాటక ప్రదర్శన ఆకట్టుకున్నది. ఇక్కడ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, ఏజీఎం ముద్రకోల రాజు, డీఎన్‌పీ శేఖర్, ఏవో సుధీర్, పీఈటీ సుధాకర్, మారుతి, ఉపాధ్యాయులు ఉన్నారు.

కోరుట్ల బస్టాండ్ వద్ద అవగాహన కల్పిస్తున్న పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య, ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్

దార్ల సందీప్‌ను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

సిరిసిల్ల టౌన్, డిసెంబర్ 9: అధైర్యపడొద్దు.. అన్నివిధాలా అండగా ఉంటామని బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు భరోసానిచ్చారు. సిరిసిల్ల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దార్ల సందీప్ తండ్రి వీరేశం శనివారం మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. వీరేశం చిత్రపటం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సందీప్‌ను పరామర్శించి ఓదార్చారు. ఇక్కడ బీఆర్ఎస్ రాష్ట్ర నేత చీటి నర్సింగరావు, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

కనగర్తిలో పశుగ్రాసం దగ్ధం

కనగర్తిలో మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

కోనరావుపేట, డిసెంబర్ 9: కనగర్తి గ్రామంలో జిల్లెల లక్ష్మారెడ్డికి చెందిన పశుగ్రాసం ప్రమాదవశాత్తు దగ్ధమైంది. తన వ్యవసాయ క్షేత్రంలో ఇటీవల వరికోతలు పూర్తయిన తర్వాత ఎండు గడ్డి పశువుల కోసమని మిషన్‌తో కట్టలు కట్టించాడు. ఎండు గడ్డి కట్టలను పక్కనే ఉన్న తన భూమిలో నిల్వ ఉంచాడు. ఈ క్రమంలో ₹20వేల విలువైన పశుగ్రాసానికి మంటలు వ్యాప్తి చెందాయి. గ్రామస్తులు వేములవాడ ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించగా, అధికారి కమలాకర్ మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కోరారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

వేములవాడ రూరల్, డిసెంబర్ 9: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన వేములవాడ రూరల్ మండలం అనుపురంలో చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రుద్రవరం గ్రామానికి చెందిన పాముల పరశురాములు (55) తన బైక్‌పై వేములవాడకు వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో అను పురం వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెం దాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.